క్లుప్తంగా

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న ఎంపీపీ, నగర పంచాయతీ చైర్మన్

బేతంచెర్ల: పట్టణంలోని అల్లబకాష్ దర్గా దగ్గర నివాసం ఉంటున్న పూజారి బన్నీ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతని ఆర్థిక పరిస్థితి సరిగా లేక పోవడంతో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సిఫారసుతో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా రూ. 52 వేలు మంజూరైంది. ఈ మేరకు శనివారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబుల్ రెడ్డి, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ ముర్తుజావలి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీ కృష్ణ చేతుల మీదుగా బాధితునికి రూ. 52 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి, నాయకులు గూని నాగరాజు, నాగేశ్వర్‌రెడ్డి, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్‌ల పంపిణీ

కొలిమిగుండ్ల: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్ విద్యార్థులకు శనివారం కొలిమిగుండ్లకు చెందిన సాయి ఎలక్ట్రానిక్స్ యజమాని శీలయ్య ఎగ్జామ్ ప్యాడ్‌లు, పెన్నులు అందజేశారు. త్వరలో జరుగనున్న పరీక్షలను దృష్టిలో ఉంచుకొని పేద విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు అందించిన శీలయ్యకు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు నాగమల్లేశుడు, ఓబయ్య, రాజాదిలీప్‌కుమార్, అనిత కుమారి, జాన్సన్ ఆర్నాల్డ్, రామకృష్ణ, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల భయం వీడాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న చింతామణి

డోన్ టౌన్ : పబ్లిక్ పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోవాలని, భయం వీడాలని జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిణి చింతామణి సూచించారు. స్థానిక ఎస్సీ బాలికల వసతి గృహంలో 10వ తరగతి విద్యార్థినులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రశ్నాపత్రాన్ని పూర్తిగా చదివి అర్థం చేసుకోవాలని, ముందుగా తెలిసిన ప్రశ్నలను ఎంపిక చేసుకోని సమాధానాలు రాయాలని సూచించారు. ఏవైన సందేహాలు ఉండే ఇన్విజిలేటర్‌తో నివృత్తి చేసుకోవాలన్నారు. అనంతరం ప్రముఖ మోటివేటర్ సాయినాథ్ పరీక్షల సమయంలో తీసుకోవాల్సి జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో బనగానపల్లె ఏఎస్‌ఓ దిలీప్‌బాషా, ఎంపీడీఓ శ్రీనివాసులు, వసతి గృహం అధికారిణి లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.


సన్మానం



బి.రష్మితను సన్మానిస్తున్న ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి

డోన్ రూరల్ : మండల పరిధిలోని ఉడుములపాడు గ్రామంలోని సచివాలయంలో పంచాయితీ కార్యదర్శిగా పని చేస్తున్న బి.రష్మితను శనివారం ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గ్రూప్4 పరీక్షల్లో జూనియర్ అసిస్టెంట్‌గా ఎన్నికైన రష్మితను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఈఓఆర్‌డీ ఎంపీడీఓ శ్రీనివాసులు, జయరాముడు, మండల పరిషత్ కార్యాలయం, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె రూరల్ : 2024లో జరిగే ఎన్నికలకు సంబంధించి సిద్ధం పోస్టర్లను శనివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని కుమారుడు కాటసాని ఓబులరెడ్డి, నాయకులు మహేష్, కిశోర్, ముర్తుజా, లియాఖత్, యూనుస్, కృష్ణరెడ్డి, మనోహర్‌రెడ్డి, నారాయణ, చాంద్, మోహన్‌రెడ్డి, మౌలి, గోరెసా, పాన్‌బీడా వలి, ఈశ్వర్, మోహన్‌బాబు, అలీఅబ్బాస్, ఆరిఫ్ సుదర్శన్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, చిన్నప్పురెడ్డి, మాధవరెడ్డి, కంబగిరి సుబ్బారెడ్డి తదితరు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట

- ప్రజా సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత
- జగనన్నకు అండగా నిలవాల్సిన తరుణం ఆసన్నం
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



కోవెలకుంట్ల: పొదుపు మహిళలకు ఆసరా మెగా చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని



సంజామల: సీఎం చిత్ర పటానికి పాలభిషేకం చేస్తున్న మహిళలు

కోవెలకుంట్ల/సంజామల: ఇల్లాలు బాగుంటే ఇల్లు బాగుంటుందని, తద్వారా కుటుంబం బాగుపడుతుందని భావించి మహిళలను ఆర్థిక బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారి సంక్షేమానికి పెద్దపీట వేశారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. శనివారం పట్టణ శివారులోని వీఆర్‌ఎస్‌ఆర్ పంక్షన్ హాలులో వైఎస్సార్ ఆసరా 4వ విడత సంబరాలు నిర్వహించారు. ఎంపీపీ భీమిరెడ్డి రమాదేవి, ఉప మండలాధ్యక్షురాలు షాజహాన్, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మెట్ల సరళ, ఉప సర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మెంబర్ కరుణాకర్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, న్యాయ విభాగ జిల్లా కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, ఏపీఎన్‌జీఓ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు గువ్వల రామకృష్ణారెడ్డి, ఎస్సీ, ఎస్టీసెల్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు శ్రీనివాసనాయక్ తదితరులతో కలిసి ఎమ్మెల్యే పొదుపు మహిళలకు ఆసరా మెగా చెక్ అందజేశారు. అదేవిధంగా మండల కేంద్రం సంజామల ప్రజా పరిషత్ కార్యాలయంలోనూ ఆసరా సంబరాలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, వైస్ ఎంపీపీ రాజశేకర్ రెడ్డిం, ముక్కమల్ల మాజీ సర్పంచ్ పోచా వెంకట రామిరెడ్డి, ఎంపీడీఓ నాగకుమార్‌తో కలసి ఎమ్మెల్యే పొదుపు మహిళలకు ఎమ్మెల్యే కాటసాని ఆసరా చెక్కు పంపిణీ చేశారు. ఆయా కార్యాక్రమాల్లో ఎమ్మెల్యే కాటసాని మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. సీఎం వైఎస్ జగన్ ప్రజా సంక్షేమం, అభివృద్ధికి సమానంగా ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తున్నారన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి 1.30 లక్షల మందికి శాశ్వత ప్రాతిపదికన, 4 లక్షల మందిని గ్రామ, వార్డు వలంటీర్లుగా నియమించి ఉపాధి కల్పించారని పేర్కొన్నారు. ఆర్థికాభివృద్ధిలో దేశంలో 22వ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ సీఎం కృషితో మొదటి స్థానం చేరుకుందన్నారు. కోవెలకుంట్లలో జరిగిన కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు లోకేశ్వరరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బాలమద్దిలేటి, వైఎస్సార్‌సీపీ నాయకులు చిక్కేపల్లి రామకృష్ణారెడ్డి, ప్రసాదరెడ్డి, ఎల్‌ఐసీ రామసుబ్బారెడ్డి, నాట్ల వెంకటేశ్వరరెడ్డి, పోతం రాంమోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సప్తగిరి నాగేశ్వరరెడ్డి, హరినాథరెడ్డి, నాగార్జునరెడ్డి, శ్రీరాముల అబ్రహం, రాంశంకర్‌రెడ్డి, సుబ్బరాయుడు, అక్బర్‌బాష, వీరారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఎంపీడీఓ సయ్యదున్నీసా, వైఎస్సార్‌క్రాంతిపథ ఏపీఎం గురుస్వామి, ఈఓపీఆర్‌డీ రాధిక పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆసరాతో రూ. 126 కోట్ల లబ్ధి: వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా బనగానపల్లె నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో నాలుగు విడతల్లో 43,233 మంది పొదుపులక్ష్మి సభ్యులకు రూ. 126.4 కోట్ల మేర లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే కాటసాని తెలిపారు. నాల్గవ విడతల్లో బనగానపల్లె మండలంలో 1,499 గ్రూపులకు సంబంధించి రూ. 64.92 కోట్లు, కోవెలకుంట్ల మండలంలో 655 గ్రూపులకు రూ. 14.92 కోట్లు, సంజామల మండలంలో 640 గ్రూపులకు రూ. 16.31 కోట్లు, కొలిమిగుండ్ల మండలంలో 915 గ్రూపులకు రూ. 20.11 కోట్లు, అవుకు మండలంలో 573 గ్రూపులకు సంబంధించి 10.14 కోట్లు పొదుపు మహిళల ఖాతాల్లో జమ అయ్యాయని వివరించారు. ఆసరా పథకం ద్వారా రాష్ట్రంలోనే బనగానపల్లె నియోజకవర్గంలో ఎక్కువ మొత్తం లబ్ధి పొంది మొదటిస్థానంలో నిలిచిందన్నారు. సంజామలలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామచంద్ర రెడ్డి, ఆకుమల్ల సొసైటీ బ్యాంక్ చైర్మన్ గౌరిగారి నాగేశ్వర్ రెడ్డి, ఎగ్గోని సర్పంచ్ అసద్ అల్లిఖాన్, నాయకులు గౌరిగారి వెంకటేశ్వర్ రెడ్డి, నరసింహారెడ్డి, నాగిరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, ఏఓ విజకుమార్ రెడ్డి, ఈఓఆర్డీ పాపారాయుడు, ఏపీఎం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరిపోయే దీపానికి... వెలుగు ఎక్కువ!

ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అని, టీడీపీ పరిస్థితి అంతేనని ఎమ్మెల్యే కాటసాని ఎద్దేవా చేశారు. చంద్రబాబు రాజకీయంగా పతనం అవుతున్నాడని, ఇవే చివరి ఎన్నికలన్నారు. అధికారం కోసం వెంపర్లాడుతున్నారని, పొత్తుల కోసం పాకులాడుతున్నారని విమర్శించారు. ప్రజలకు జరుగుతున్న మేలును ఓర్వలేక టీడీపీ నాయకులు ప్రతి మంచిపనిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. మహిళలను అన్ని విధాలా ఆదుకుంటామని 2014వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు... అన్నివర్గాల ప్రజలను మోసం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మరో రెండు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు రానున్న నేపథ్యంలో తిరిగి ప్రజలను మభ్య పెట్టేందుకు బాబు కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారని, మోసపూరిత వాగ్ధానాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలువాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. వైఎస్సార్‌సీపీని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం

బనగానపల్లె రూరల్ : ప్రజా సంక్షేమం, అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాధాన్యనిస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. బనగాన పట్టణంలో శనివారం సాయంత్రం వైఎస్సార్‌సీపీ యువనేత, ఎమ్మెల్యే తనయుడు కాటసాని ఓబులరెడ్డి, అవుకు, బనగానపల్లె మండలాల వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు కాటసానితిరుపాల్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మీసుబ్బమ్మ, మార్కెట్ యార్డు చైర్మన్ దీవెనమ్మలతో కలిసి కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. పెండేకంటినగర్‌లో రూ.15లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, ఎన్జీఓ కాలనీలో రూ.1.19 కోట్లతో ఏర్పాటు చేసిన ఓహెచ్‌ఎస్ ట్యాంకు, కాశయ్యతోట వద్ద రూ.30లక్షలతో ఏర్పాటు చేసిన డ్రైయిన్స్, మార్కెట్ యార్డు సమీపంలో రూ.18లక్షలతో ఏర్పాటు చేసిన మరో డ్రైయిన్, స్థానిక సర్కిల్ కార్యాలయం నుంచి కూరగాయాల మార్కెట్ వరకు రూ.50లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, రూ.43.60లక్షలతో నిర్మించి బనగానపల్లె సచివాలయం-5ను ప్రారంభించారు. పోలీసు సర్కిల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె పట్టణాన్ని నాలుగున్నరేళ్లలో అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి కోర్టుకెళ్లి అడ్డుకోవడం మూలంగా పట్టణ పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేకపోయానని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయపోరాటంలోనూ విజయం సాధిస్తామని, పేదలందరికీ ఇళ్ల పట్టాలతోపాటు గృహాలు నిర్మిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతకుముందు ఎమ్మెల్యే స్వగృహం నుంచి యువనేత కాటసాని ఓబులరెడ్డి ఆధ్వర్యంలో పెండేకంటి నగర్‌తో పాటు ప్రారంభోత్సవలు ఉన్న ప్రదేశాలకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ ఉమాకాంత్‌రెడ్డి, పీఆర్ డీఈఈ నాగశ్రీనివాసులు, ఎంపీడీఓ శివరామయ్య, ఏఈలు రమణ, సాయికృష్ణ, మహేష్, షేక్ ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, భానుముక్కల సహకార సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు, ఎంపీటీసీలు తాహీర్, వెంకటసుబ్బయ్య, శ్రీవేణి, వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, నూకల వెంకటసుబ్బయ్య, సత్యమయ్య, రామాంజనేయులు, నూకల విజయకుమార్, జీటీ వెంకట్రామిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సిద్ధం రెడ్డి రామ్మోహన్‌రెడ్డి, అంబటి రవికుమార్‌రెడ్డి, మహబూబ్‌వలి, సురేష్, ప్రతాప్‌రెడ్డి, వడ్డె వెంకటేశ్వర్లు, జగదీశ్వర రెడ్డి, నారాయణరెడ్డి, అబ్దుల్ ఫైజ్, పెద్దన్న, రామచంద్రారెడ్డి, మాబుసా,కిశోర్, ఎయిటెల్ మనోహర్, కాంట్రాక్టర్లు మద్దయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



బనగానపల్లె ఎన్జీఓ కాలనీలో ఓహెచ్‌ఆర్ ట్యాంకును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

అంకితభావ సేవలతో గుర్తింపు



మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటరెడ్డి

డోన్ టౌన్: ప్రజలకు అంకితభావంతో సేవలు అందించినప్పుడే అధికారులు గుర్తింపు పొందుతారని డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఆర్డీఓ వెంకటరెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బదిలీపై వెళ్తున్న ఆర్డీఓ వెంకటరెడ్డి, డోన్, ప్యాపిలి తహసీల్దార్‌లు విద్యాసాగర్, నరేంద్రనాథ్‌రెడ్డిని శనివారం సాయంత్రం స్థానిక నూతన అతిథి గృహంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ప్యాపిలి తహసీల్దార్ చంద్రశేఖర్‌వర్మ, డోన్ సీఐ ప్రవీణ్‌కుమార్, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు



మాట్లాడుచున్న డీఎస్పీ శ్రీనివాసరెడ్డి

డోన్ టౌన్ : అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించమని, కఠిన చర్యలు తప్పవని డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. రాబోవు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని శనివారం రాత్రి సీఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని చిగురుమానుపేట ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా అల్లర్లకు పాల్పడిన, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా జైలు ఊచలు లెక్కపెట్టాల్సి ఉంటుందన్నారు. పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంటుందని, పట్టణం వదలి వెళ్లాల్సి ఉంటే పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐలు శరత్‌కుమార్‌రెడ్డి, నగేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ తిరుపాల్

బనగానపల్లె : సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నందివర్గం ఎస్ఐ తిరుపాల్ పేర్కొన్నారు. శనివారం రాత్రి పలుకూరులో ఎస్ఐ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. సైబర్ మోసాలతో పాటు ఎన్నికల సందర్భంగా ప్రజలు మెలగాల్సిన తీరును సూచించారు. ఐకమత్యంగా ఉండాలని, సోదరభావంతో మెలుగుతూ గ్రామాభివృద్ధికి పాటుపడాలని ఈ సందర్భంగా ఎస్ఐ గ్రామస్తులకు సూచించారు.

పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించిన విద్యార్థినులు

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో వృత్తి విద్య అభ్యసిస్తున్న విద్యార్థినులు శనివారం వృత్తి విద్య ట్రైనర్ రమాదేవి, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ గీతాంజలిల ఆధ్వర్యంలో స్థానిక వాసవీ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న పలు ల్యాబ్‌లను వాటి ఉపయోగాలను కళాశాల అధ్యాపకులు విద్యార్థినులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమణారెడ్డి, ఫ్యాకల్టీ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆసరా వారోత్సవాలు

కొలిమిగుండ్ల: మండల కేంద్రం కొలిమిగుండ్లలోని షిర్డీసాయి పంక్షన్ హాల్‌లో ఆదివారం సాయంత్రం వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి హాజరవుతారని చెప్పారు.

క్యాన్సర్‌పై అవగాహను ఉండాలి

డోన్ టౌన్ : క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హెచ్‌ఎం మైమున్నీసా, సమాజిక కార్యకర్త మమ్మద్‌రఫీ తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ వ్యాధి నివారణ దినోత్సవం పురష్కరించుకుని శనివారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రభుత్వం ముంద్రించిన కర పత్రాలను మమ్మద్ రఫీ విద్యార్థులకు పంపిణీ చేశారు.

ప్యాపిలి ఎంపీడీఓగా సాయి మనోహర్



ప్యాపిలి: ప్యాపిలి ఎంపీడీఓగా సాయి మనోహర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన ఫజుల్ రహిమాన్ వైఎస్సార్ జిల్లా మైదుకూరుకు బదిలీపై వెళ్లారు. సత్యసాయి జిల్లా బత్తలపల్లి ఎంపీడీఓగా పని చేసిన సాయిమనోహర్ ఇక్కడకు బదిలీ అయ్యారు. ఈ మేరకు బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓను అధికారులు, ప్రజాప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

అవుకు ఎంపీడీఓగా మల్‌రెడ్డి



అవుకు: అవుకు ఎంపీడీఓగా ఏ. మల్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన రాయచోటి నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. అంతకు ముందు ఇక్కడ పనిచేస్తున్న వెంకటేశ్వరరెడ్డి హిందూపురానికి బదిలీ అయ్యారు. ఎంపీడీఓ మాట్లాడుతూ రెవెన్యూ, సచివాలయ ఉద్యోగుల సహకారంతో రానున్న ఎలక్షన్లను సమర్థవంతగా నిర్వహిస్తామని తెలిపారు.

డోన్ ఎంపీడీఓగా శ్రీనివాసులు



డోన్ రూరల్ : డోన్ ఎంపీడీఓగా ఏవీ శ్రీనివాసులు శనివారం బాధ్యతలు స్వీకరిచారు. ఆయనకు పలువురు ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

బేతంచెర్ల తహసీల్దార్ గా జీవన్ చంద్రశేఖర్

బేతంచెర్ల: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బేతంచెర్ల తహసీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి వైఎస్సార్ కడప జిల్లా మైదుకూర్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వైఎస్సార్ కడప జిల్లా తహసీల్దార్ జీవన్ చంద్ర శేఖర్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ మేరకు శనివారం బాధ్యతలు స్వీకరించిన జీవన్ చంద్రశేఖర్‌కు డీటీ సత్యదీప్, సర్వేయర్ జ్యోస్నా, ఆర్ఐ శ్రీదేవి, వీఆర్వోలు పుష్పగుచ్చం అందిజేసి అభినందనలు తెలిపారు.

ఎంపీడీఓగా రవి చంద్ర

ఎన్నికల నేపథ్యంలో బేతంచెర్ల ఎంపీడీఓ వెంగన్న అనంతపురం జిల్లా కనగానపల్లి మండలకు బదిలీ అవ్వగా ఆయన స్థానంలో సత్యసాయి జిల్లా అగిలి మండలం ఎంపీడీఓ బీవీ. రవి చంద్ర ఇక్కడికి వచ్చారు. ఈ మేరకు బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓకు ఈఓ ఆర్డీ వెంకటరంగనాయక్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, పుష్ప గుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు.

నీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు



నీటి సరఫరాను పర్యవేక్షిస్తున్న చైర్మన్ రాజేష్

డోన్ : ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని గాజులదిన్నె ప్రాజెక్టు ద్వారా డోన్ పట్టణ ప్రజలకు జరుగుతున్న మంచినీటి సరఫరాకు గత 20రోజులుఆ తీవ్ర ఆటంకం ఏర్పడుతుండటంతో ప్రజలకు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. శనివారం పట్టణంలోని శివారు ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా జరుగుతున్న మంచినీటి సరఫరాను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కౌన్సిలర్ మహేశ్వరరెడ్డితో కలిసి మాట్లాడుతూ 70 కిలోమీటర్ల పొడవున ఉన్న గాజులదిన్నె ప్రాజెక్టు నీటి సరఫరా పైపులైన్‌ను తరచుగా గొర్రెల కాపరులు, పొలం యజమానులు ధ్వంసం చేస్తుండటంతో పాటు విద్యుత్ మోటార్లు కాలిపోతుండటంతో పట్టణంలో మంచినీటి ఎద్దడి ఏర్పడిందన్నారు. ఈనెల 5వ తేదీ లోపు పైపులైన్ మరమ్మత్తు పనులు పూర్తయితే 6వ తేదీ నుండి పట్టణ ప్రజలకు క్రమం తప్పకుండా మంచినీటిని సరఫరా చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

టీడీపీ వీడీ వైఎస్సార్‌సీపీలో చేరిక



ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో కూరగాయాల మార్కెట్ హమాలీ కుటుంబాలు

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె పట్టణంలోని కూరగాయాల మార్కెట్‌లో పనిచేయు టీడీపీకి చెందిన 20 హమాలీ కుటుంబాలు శనివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహంలో టీడీపీకి చెందిన హుస్సేన్‌వలి, నాగేంద్ర, పరమేష్, శ్రీనివాసులు, చంద్ర, గోపాల్, అబ్దుల్లా, వెంకటేష్, రాజా, పరమేష్, రాజా, హుస్సేన్, నాగార్జున, శేఖర్, షంషీర్, సురేంద్ర, బాలకృష్ణ, రసూల్, శేషు, బాలచంద్రుడు, బాలు రమేష్, వెంకటేష్, గుర్రప్ప, రవి తదితరులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైఎస్సార్‌సీపీ కండవవేసి సాదరంగా వైఎస్సార్‌సీపికిలో ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కూరగాయాల రెహమాన్, నారాయణ, ముర్తుజాహుస్సేన్, అలిఅబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన ఉపేంద్ర రెడ్డి

సంజామల: మండల పరిధిలోని ఎగ్గోని గ్రామానికి చెందిన టీడీపీ నాడకుడు ఉపేంద్ర రెడ్డి ఎమ్మెల్యే కాటసాని రామిడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాడు. ఉపేంద్ర రెడ్డికి ఎమ్మెల్యే వైస్సార్‌సీపీ కండవ వేసి సాధారంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, ముచ్చలపూరి సర్పంచ్ అసద్ అల్లిఖాన్, వైఎస్సార్‌సీపీ నాయకులు రామక్రిష్ణ రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణుల ఓవరాక్షన్!

- ప్రజలకు తప్పని ఇబ్బందులు

డోన్ : టీడీపీ శ్రేణుల ఓవరాక్షన్ మూలంగా ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. డోన్ టీడీపీ వర్గ పోరుతో చేపట్టే కార్యక్రమాలతో పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురువుతున్నారు. డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ విషయంలో కోట్ల, కేఈ, ధర్మవరం సుబ్బారెడ్డి వర్గీయులు సోషల్ మీడియాలో టికెట్ మాకే అంటే మాకే అంటూ హంగామా సృష్టిస్తున్నారు. ఇదిలా ఉండగా, డోన్ నుండి టీడీపీ అభ్యర్థిగా కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి పేరు కొన్ని పత్రికలు, ఛానళ్లలో రావడంతో ఆయా వర్గాలను రెచ్చగొట్టే విధంగా ధర్మవరం సుబ్బారెడ్డి వర్గీయులు పోస్టులు పెడుతూ ఉద్రిక్తతకు కారణమవుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి 8 గంటలకు ధర్మవరం సుబ్బారెడ్డికి టికెట్ ఖాయమైందంటూ ఆయన వర్గీయులు పట్టణంలో విచ్చలవిడిగా ప్రవర్తించారు. సైలెన్సర్లు లేని వాహనాలతో అత్యంత వేగంగా తిరుగుతూ పట్టణ ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. బాణా సంచా పేల్చుతూ రోడ్లలో వాహనాలను నిలిపి అలజడులు సృష్టించారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎంపీపీ



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ నాయకులు

బేతంచెర్ల: మండల పరిధిలోని ఎం,పేండేకల్లులో పలు అభివృద్ధి పనులను ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబుల్‌రెడ్డి, ఉర్దూ అకాడమీ , మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్లు ముర్తుజావలి, ఖాజా హుసేన్ ప్రారంభించారు. రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.17.50 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ను సర్పంచ్ ముచ్చు రామక్క, ఎంపీటీసీ మహేశ్వరి, ఏడీఏ అశోక్ వర్ధన్ రెడ్డి, ఏఓ కిరణ్ కుమార్, పంచాయతీ రాజ్ ఇంజినీర్ గణేష్ ఆధ్వర్యంలో వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని, గ్రామ స్థాయిలో సచివాలయాల ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్‌కు 15 సెంట్లు విరాళంగా ఇచ్చిన తిరువీధి రత్నమ్మ కుటుంబ సభ్యలను సన్మానించారు. అనంతరం జెడ్పీ హైస్కూల్లో హెచ్‌ఎం శ్రీదేవి ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ కృష్ణ , వైఎస్సార్ సీపీ నాయకులు సురేంద్రనాథ్‌రెడ్డి, దస్తగిరి, గోపాల్ రెడ్డి, గూని నాగరాజు,నాగేశ్వర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, పరమేష్, వెంకిరెడ్డి, ఎర్రరెడ్డి, రాంభూపాల్, నాగమద్దయ్య, సర్వేశ్వర్‌రెడ్డి, జయరాముడు పాల్గొన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

బనగానపల్లె రూరల్ : మండలంలోని యాగంటిపల్లె గ్రామ సమీపంలో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే)లో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డోమెస్టిక్ డేట ఎంట్రి ఆపరేటర్ ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని కేవీకే ప్రధాన సీనియర్ శాస్త్రవేత్త ధనలక్ష్మీ సూచించారు. మూడు నెలల పాటు నిర్వహించే ఈ ఉచిత శిక్షణకు ఇంటర్ ఆపై అభ్యసించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.